# నేటి రాజ్యం

APTEL/2013/49860

తెలుగు దినపత్రిక

ప్రతి క్షణం,ప్రజల పక్షం NETI RAJYAM TELUGU DAILY



విలేకరులు కావలెను

దినపత్రికలో పని చేయుటకు జిల్లా వ్యాప్తంగా విలేకరులు కావలెను ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి

సెల్ : 6305867557



కర్నూలు | ఎడిటర్ : షేక్ మక్బూల్ భాష | సంపుటి : 11 సంచిక 262 | గురువారం 12-06-2025 | పేజీలు : 04 | వెల: రూ. 1.00


# సూపర్ సిక్స్ లో మరో ముఖ్యమైన హామీకి సిఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్




అమరావతి, జూన్ 11: తల్లులకు కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. రేపే (జూన్ 12) తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద వారివారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయనుంది.ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది సర్కార్. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు అర్ధరాత్రి నుంచే నిధులు విడుదలకానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం పథకం అమలు కానుంది.అడ్మిషన్లు పూర్తి అయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమకానున్నాయి. ఈ మేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ ఈరోజు అర్ధరాత్రికి ప్రభుత్వం జీవో విడుదల చేయనుంది. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్,

## మాట నిలబెట్టుకున్న సర్కార్.. నిధుల విడుదల

మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలను ప్రభుత్వం అమలు చేసిన విషయం తెలిసిందే. ఇక తల్లికి వందనం నిధుల విడుదల చేయాలన్న నిర్ణయంతో ఇచ్చిన మాటను నిలుపుకుంది కూటమి సర్కార్.

# ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న హోం మంత్రి

**రైతులకు విత్తనాల పంపిణీ, డ్రోన్ ప్రారంభం..**

**రైతులకు మేలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**సాంకేతికత జోడిస్తే వ్యవసాయ పనులు సులభం**

**- హోం మంత్రి అనిత**

యస్ రాయవరం,జూన్ 11:అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు.యస్ రాయవరం మండలం గెద్దపాలెం గ్రామంలో జరిగిన ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, భూమి పూజ చేసి సంప్రదాయంగా కాడెద్లతో నాగలి పట్టి పొలం దున్నారు.ఈ సందర్భంగా మంత్రి అనిత రైతులకు రాయితీపై విత్తనాలను పంపిణీ చేశారు. వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహిస్తూ 80 శాతం రాయితీపై డ్రోన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, రైతులకు ఆధునిక సాంకేతికత ఆధారంగా పరికరాలు అందించడమే లక్ష్యమన్నారు. డ్రోన్ల సాయంతో ప్రస్తుతం రైతులు వ్యవసాయ పనులను సులభతరం చేసుకుంటున్నారని చెప్పారు.రైతుల సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. రైతు దేశానికి వెన్నెముకలాంటివారని అభిప్రాయపడ్డారు. పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తాం



అమరావతి: మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, డ్యూటీలో ఉన్న పోలీసులపై వైసీపీ సైకోలు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారంటూ మంత్రి లోకేష్ దుయ్యబట్టారు. జగన్ తన తల్లిని, చెల్లిని మెడపట్టి బయటకు గెంటేశారని, అలాగే వారిని కోర్టుకు ఈడ్చారని ఫైర్ అయ్యారు. సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు మహిళలను గౌరవిస్తారని ఆశించడం అత్యాశలేనని లోకేష్ విమర్శించారు. మహిళలపై వైసీపీ నేతలు మాట్లాడుతున్న మాటలకు, పొదిలిలో మహిళలపై చేసిన దాడికి జగన్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు

**పొదిలిలో పొగాకు బోర్డును సందర్శించిన మాజీ ముఖ్యమంత్రి జగన్**



ఒంగోలు,రాష్ట్రంలో రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నా పట్టించుకునే స్థితిలో కూటమి ప్రభుత్వం లేదని, చంద్రబాబు సీఎం కావడం రైతుల పాలిట శాపమని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పొదిలి పొగాకు బోర్డును సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఇవాళ రైతులు నానా అవస్థలు పడుతున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రకాశం జిల్లాలో (పరుచూరు, కొండెపి) ఇటీవలే ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు. మద్దతు ధర కంటే తక్కువవకు అమ్ముకోవాల్సిన పరిస్థితి వుందని అన్నారు. రాష్ట్రంలోని రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నామని, ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని జగన్ అన్నారు. వరి, మిర్చి, పొగాకు పంటలు చూసినా గిట్టుబాటు ధర లేదన్నారు.మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మోదీ ఇచ్చారు. చంద్రబాబు ఎగ్గొట్టారని అన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు

**కర్నూలు జిల్లాలో వివిధ శాఖల ద్వారా 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు**

**రూ.80 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం**

**పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం**

**జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**




కర్నూలు, జూన్ 11: అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.బుధవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రూ.678.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, రూ. 141 లక్షల రూపాయల వ్యయంతో కర్నూలు - అనుగొండ రోడ్డు నుండి దొడ్డిపాడు వరకు నిర్మించిన తారురోడ్డు, రూ. 2250.00 లక్షలు అంచనా వ్యయంతో రెండు వరసల రహదారిగా వెడల్పు చేసి నిర్మించిన నన్నూరు - చిన్నటేకూరు - కె.నాగలాపురం - గూడూరు - సి. బెలగళ్ - ఎమ్మిగనూరు రోడ్ ప్రారంభం, రూ.40 లక్షల రూపాయల వ్యయంతో ఎన్ హెచ్ 40 నుండి నన్నూరు ఎస్సీ కాలనీ చర్చి వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పునర్నిర్మాణం పనులకు జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత , జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే కాకుండా యావత్తు భారతదేశానికి ఒక స్ఫూర్తిదాయకంగా తడకనపల్లి గ్రామం నిలిచిందన్నారు. అని అటువంటి గ్రామంలో ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా ఉ ందన్నారు... కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు...జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ంఖఇచిఎఆఅ, ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖల ద్వారా 10 నెలల కాలంలోనే 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు చేశామన్నారు.. ఇందులో కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు..పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా 9 వేల 718 ఎకరాలు సేకరించి ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఓ/రా జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ 413.19 ఎకరాల్లో రూ.2938 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు.. అలాగే 300 ఎకరాలలో డ్రోన్ కార్పొరేషన్, 1002.36 ఎకరాలలో పీపుల్ టెక్ కంపెనీ ద్వారా సెమీ కండక్టర్, బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రూ.320 కోట్లతో జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతోందన్నారు.. రూ. 11 కోట్లతో టమాటో ప్రాసెసింగ్ యూనిట్ 77 ఎకరాల్లో ఎమ్మిగనూరు లో మెగా టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చుమర్రి నుండి ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు రూ.428 కోట్ల రూపాయలతో నీటి సరఫరా కోసం పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు.. గ్రీన్ కో కంపెనీ ద్వారా 1680 మెగా వాట్ల సామర్థ్యం కలిగిన పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానుందన్నారు. 10 నెలల కాలంలోనే 7 వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యం కాగా, ప 5 వేల 653 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు.హంద్రీ నీవా ప్రాజెక్టు కు బడ్జెట్ లో రూ.3 800 కోట్లు రూపాయలు కేటాయింపు చేశామంటే, రాయలసీమకు అందులోనూ కర్నూలు జిల్లాకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇందుకు నిదర్శనం అన్నారు...రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఒక జీవనాడి లాంటిదన్నారు.. అటువంటి హంద్రీనీవాకు గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు.. మోటర్లకు సంబంధించినటువంటి కరెంట్ బిల్లులు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు.. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్యాల దగ్గర నుండి చిట్ట చివరి ప్రాంతం వరకు కూడా పెద్ద ఎత్తున పనులు జరుగుతున్నాయన్నారు.. అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు కూడా చేపడుతున్నామన్నారు.. ఆస్తి హక్కు కల్పించి మహిళల అభివృద్ధికి ఎన్టీఆర్ కృషి చేశారని, అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక సాధికారతకు నాంది పలికారన్నారు..

# పది రోజులు ముందుగానే లక్ష్యాన్ని దాటిన యోగాంధ్ర

**2 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు చేసుకున్న యోగాభిలాషులు**

**ప్రజా స్పందనపై హర్షాన్ని వెలిబుచ్చిన వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

విజయవాడప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం 10 రోజులు ముందుగానే నిర్దేశించిన లక్ష్యాలను దాటి ముందుకు సాగుతోందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మే 31న యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. జూన్ 21న విశాఖపట్నంలో జరిగే ప్రధాన కార్యక్రమంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా లక్షకు పైగా ఎంపిక చేసిన కేంద్రాల్లో 2 కోట్ల మంది యోగాభిలాషులు పాల్గొనే దిశగా లక్ష్యాన్ని నిర్దేశించింది. 2 కోట్ల రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని అధిగమించి జూన్ 10 రాత్రి వరకు 2,04,64,831 యోగాభిమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.



భగవాన్ శ్రీ బాల సాయిబాబా భక్తులు నేడు కర్నూలు నగరంలోని బాల సాయిబాబా ఆశ్రమంలో, భగవాన్ శ్రీ బాల సాయిబాబా సమాధిని దర్శించుకొని, వారి ఆశీస్సులు దివ్య ఆశీస్సులు పొంది . భగవాన్ శ్రీ బాల సాయిబాబా నేర్పించినటువంటి ఆధ్యాత్మిక అభివృద్ధి కోసమై భగవాన్ శ్రీ బాల సాయిబాబా సేవయే పరమాధర్మముగా ఎరిగి ఇహ లోకంలో చేసే పుణ్య కార్యాలయం పరలోకంలో మాకు కాపాడుతాయియని భావించి ప్రజలకు దీనులకు గోవులకు సేవ చేశారు. భగవాన్ శ్రీ బాల సాయిబాబా గారి అవతార లక్ష్యం సేవయే మార్గం అని ఒక పూట కూడా కడుపు నింపుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారికి , మరియు, మూగజీవులకు ఆహారాన్ని అందించి వారి ఆశీస్సులు ఆశీస్సులు పొంది వారు తమ జీవితం యొక్క పరమార్ధాన్ని పొందెదరు అని వారి నమ్మకంగా సేవ చేశారు భారతదేశంలోని సంస్కృతి ఆచారాలతో పాటు భగవాన్ శ్రీ బాల సాయిబాబా నేర్పించినటువంటి ఆధ్యాత్మిక మార్గంలో సేవా కార్యక్రమాలు చేస్తూ మూగజీవాల ఆశీస్సులు అందుకున్న విదేశీ మహిళ ,,ఈ కార్యక్రమంలో విదేశీ మహిళా భక్తురాలు మౌనిక తో పాటుతో పలువురు భక్తులు కూడా పాల్గొన్నారు........

# సంపాదకీయం

గురువారం 12-06-2025

## మణిపూర్ లోమళ్లీ మంటలు

ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మళ్లీ మండుతోంది. మెయితీ తెగకు చెందిన అరంబాయ్ తెంగోల్ వర్గం కీలక నేత కానన్ సింగ్‌తో పాటుగా మరి కొందరిని శనివారంనాడు అరెస్టు చేయడంతో మరోసారి ఘర్షణలు మొదలయ్యాయి. కానన్ సింగ్‌కు మెయితీలలో గట్టి పట్టు ఉంది. అయితే మణిపూర్ హింసాకాండలో పాత్ర ఉందన్న ఆరోపణలతో ఆయనను అరెస్టు చేశారు. కానన్ సింగ్‌ను అరెస్టు చేసినందుకు నిరసనగా ఆందోళనకారులు ఆదివారం రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. నిషేధాజ్ఞలను సైతం లెక్కచేయకుండా ఆందోళనలు చేశారు. తమ నాయకుడిని విడుదల చేయాలంటూ కొందరు వంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతి చేసుకుంటామని బెదిరించారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను రద్దు చేశారు. కొన్ని చోట్ల కర్ఫ్యూను సైతం విధించారు.మరోవైపు మణిపూర్‌లో తాజా హింసాకాండపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీలో రెండు రోజులుగా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తున్నారు. కేంద్రం పిలుపు మేరకు మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ అమిత్‌షాతో చర్చలు జరపడం కోసం సోమవారం ఢిల్లీకి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. అయితే మణిపూర్ అల్లర్లు ఇప్పటికిప్పుడు మొదలైనవి కావు. గత రెండేళ్లుగా అక్కడ కుకీ గిరిజనులు, మైదాన ప్రాంతానికి చెందిన మెజారిటీ మెయితీల మధ్య ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ అల్లర్లలో 260 మందికిపైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ శరణార్థి శిబిరాల్లోనే తలదాచుకుని ఉన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం సొంతపార్టీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినా పరిస్థితులు కొలిక్కి రాలేదు.కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించడంతో రాష్ట్రంలో శాంతి నెలకొంటుందని అందరూ భావించారు. గత ఫిబ్రవరిలో రాష్ట్రపతిపాలన అమలులోకి వచ్చాక రాష్ట్రం కాస్త శాంతించినట్లు కనిపించినా ఇప్పుడు మళ్లీ హింసాకాండ మొదలైంది. మైదాన ప్రాంతాలకు చెందిన మెజారిటీ మెయితీ తెగ తమకు కూడా గిరిజన హోదా కల్పించాలని గత కొన్నేళ్లుగా ఆందోళన చేస్తూ వస్తున్నారు. దీన్ని కొండ ప్రాంతాలకు చెందిన కుకీ తెగ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మెయితీలకు గిరిజన హోదా కల్పించినట్లయితే తమ ప్రాంతాలపై వారి ఆధిపత్యం మొదలవుతుందని, తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందనేది వారి భయం. అయితే మెయితీలకు గిరిజన హోదా కల్పించాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ 2023 మేలో మణిపూర్ హైకోర్టు తీర్పునివ్వడం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది.ఒక్కసారిగా రాష్ట్రం అగ్నిగుండంగా మారింది. మెయితీ తెగకు చెందిన గ్రామాలపై కుకీలు దాడి చేయడం, కుకీలకు చెందిన మహిళలను మెయితీ వర్గం ప్రజలు చెరబట్టడం, పలువురు హత్యకు గురికావడంతో మణిపూర్ అంతటా ఉద్రిక్తత నెలకొంది.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ పార్టీకే చెందిన బీరెన్ సింగ్ ప్రభుత్వంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పరోక్షంగా ఆయనకు మద్దతుగా నిలిచింది. విపక్షాలన్నీ బీరెన్ సర్కార్‌ను తప్పించాలని డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కసారి కూడా మణిపూర్‌లో పర్యటించి అక్కడి ప్రజలకు భరోసా కల్పించలేదు. పైగా ప్రతిపక్షాలకు చెందిన నేతలు మణిపూర్‌లో పర్యటించడానికి యత్నిస్తే అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నించారు. అయితే రానురాను పరిస్థితి చేయిదాటి పోతోందని భావించిన కేంద్రం చివరికి బీరెన్ సింగ్‌ను పదవినుంచి తప్పించినప్పటికీ రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయకుండా సుప్త చేతనావస్థలోనే ఉంచింది రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడితే మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలన్నది కేంద్రం ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇటీవల మణిపూర్‌కు చెందిన పలువురు బిజెపి ఎంఎల్ఏలు ఢిల్లీలో అమిత్ షాను కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడమే దీనికి నిదర్శనం. మణిపూర్ ఉద్రిక్తతలను కేంద్రం ఇప్పటికీ శాంతిభద్రతల సమస్యగానే చూస్తుండడం విచారకరం. రాష్ట్రంలో రెండు బలమైన తెగల మధ్య కొనసాగుతున్న హింసాకాండకు శాశ్వతంగా ముగింపు పలికే దిశగా చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పని చేసిన భల్లాకు రాష్ట్రంలోని పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఉంది.కూడా రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే బాధ్యతను పూర్తిగా ఆయనకు అప్పజెప్పింది. అయితే గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు గడిచినప్పటికీ భల్లా ఇరువర్గాలతో శాంతి చర్చలకు ప్రయత్నం చేయకపోవడం ఆశ్చర్యకరం.మరోవైపు గత రెండేళ్ల కాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని మణిపూర్‌లో ఒక్కసారి కూడా పర్యటించకపోవడంపై రాజకీయ పార్టీలేకాక మేధా వివర్గాలు కూడా విమర్శలు గుప్పిస్తున్నాయి. దేశానికి ప్రధానిగా అన్ని రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడాల్సిన మోడీ సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్‌ను మాత్రం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారనేది ఎవరికీ అంతుబట్టని విషయంగా మారింది. చిన్న రాష్ట్రమైనా సరిహద్దు రాష్ట్రంగా దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. సుదీర్ఘ కాలం శాంతిభద్రతల సమస్య కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ప్రజలు సైతం అభద్రతా భావంతోనే రోజులు వెళ్లదీస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలన్నీ కూడా చాలా సున్నితమైనవని అందరికీ తెలిసిందే. ఈ దృష్టానైనా మణిపూర్ జాతుల సమస్యకు వీలైనంత త్వరలో ఓ శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడం అత్యవసరం. ప్రపంచ స్థాయి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రధాని మోడీకి ఈ సమస్యను పరిష్కరించడం పెద్ద కష్టమేమీ కాదు.

# సిద్ధమవుతున్న తల్లికి వందనం పథకం

తిరుపతి, జూన్ 11,పిల్లలకు ఇచ్చే గొప్ప బహుమతి ఏదైనా ఉందంటే.. అది 'విద్య'. జీవితాలను మార్చేసే ఆయుధం చదువే. అలాంటి చదువు.. పేదరికం కారణంగా ఏ పిల్లవాడికీ దూరం కాకూడదు. ఈ లక్ష్యంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం 'తల్లికి వందనం' . పేదరికం కారణంగా విద్యను మధ్యలోనే ఆపకుండా విద్యార్థులు తమ చదువును కొనసాగించడానికి ఆర్థిక చేయూత అందించడం ఈ పథకం ఉద్దేశ్యం. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీలలో ఈ పథకం ఒకటి. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'తల్లికి వందనం' పథకం, గత ప్రభుత్వ 'అమ్మ ఒడి' పథకం వివరాలు, వాటి మధ్య తేడాలు, అర్హతలు, దరఖాస్తు ప్రక్రియ తదితర పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకోండి..

తల్లికి వందనం పథకం అంటే ఏమిటి?

పేద పిల్లలు చదువును మధ్యలోనే ఆపకుండా కొనసాగించేందుకు తల్లికి వందనం పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి విద్యార్థికి ఏటా రూ. 15,000 ఆర్థిక సహాయం అందిస్తారు. ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా ఇది వర్తిస్తుంది. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు ఈ సాయం అందిస్తారు. ఈ మొత్తాన్ని తల్లి బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేస్తారు.

తల్లికి వందనం పథకం అర్హతలు:దరఖాస్తుదారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నివాసి అయి ఉండాలి.విద్యార్థి 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలో చదువుతుండాలి.విద్యార్థికి కనీసం 75% హాజరు తప్పనిసరి.విద్యార్థి తల్లి పేరు మీద బ్యాంక్ ఖాతా ఉండాలి.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలే ఈ పథకానికి అర్హులు (పేదరిక రేఖకు దిగువన ఉండాలి).ప్రభుత్వ ఉద్యోగులు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ తదితర ప్రజా ప్రతినిధుల పిల్లలు ఈ పథకానికి అర్హులు కారు.తల్లికి వందనం పథకం దరఖాస్తు విధానం:ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలల్లో




చదువుతున్న పేద పిల్లలకు ఈ పథకాన్ని వర్తింపజేస్తారు. ఆయా పాఠశాలల నుంచి డేటాను సేకరించి లబ్ధిదారులకు నేరుగా బ్యాంకు ఖాతాల్లో రూ.15000 జమ చేస్తారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించి ఈ పథకం కింద పేరు నమోదు చేయించుకోవచ్చు. కుటుంబ వార్షిక ఆదాయం 2 లక్షల కంటే తక్కువ ఉన్న వారికే ఈ పథకం వర్తిస్తుంది.గత ప్రభుత్వంలో 'అమ్మ ఒడి' పేరుతో ఈ పథకాన్ని అమలు చేశారు. దాదాపుగా అమ్మ ఒడి పథకం కింద లబ్ధి పొందిన విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకం కింద లబ్ధి చేకూరుతుంది. మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే.. గతంలో అమ్మ ఒడి పథకం కింద ఇచ్చే 15 వేల రూపాయల్లో పాఠశాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ.2000 కట్ చేయగా.. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ.15000 మొత్తం తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపింది. ఇక కొత్తగా ఈ పథకం కింద చేరేందుకు ప్రభుత్వం త్వరలో మార్గదర్శకాలను విడుదల చేసే అవకాశం ఉంది.ఆన్‌లైన్ దరఖాస్తు విధానం:ప్రస్తుతం తల్లికి వందనం పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ విధానం అందుబాటులో లేదు. ఈ పథకం కోసం ప్రత్యేకంగా అధికారిక వెబ్‌సైట్, దాని ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సదుపాయాన్ని భవిష్యత్తులో తీసుకొచ్చే అవకాశం ఉంది.తల్లికి వందనం పథకం ధరఖాస్తుకు అవసరమైన పత్రాలు:ఆధార్ కార్డు (తల్లి మరియు విద్యార్థి)తల్లి పేరు మీద ఉన్న బ్యాంక్ ఖాతా వివరాలూఠశాల రికగ్నిషన్ సర్టిఫికెట్ (లేదా విద్యార్థి ప్రస్తుత పాఠశాల నుండి ధృవీకరణ)ఆదాయ ధృవీకరణ పత్రంఅడ్రస్ ప్రూఫ్

విద్యార్థి హాజరు వివరాలు

పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (విద్యార్థి మరియు తల్లి)

లింకింగ్ తప్పనిసరి..తల్లికి వందనం పథకం ద్వారా ప్రయోజనం పొందాలంటే, విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాను ఆధార్‌తో అనుసంధానించడం (ఔఖఅఎ లింకింగ్) తప్పనిసరి. సంబంధిత బ్యాంకుకు వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. లేదా నెట్ బ్యాంకింగ్, మొబైల్ యాప్ ద్వారా కూడా ఆధార్‌ను లింక్ చేసుకునే అవకాశం ఉంది. మీ సేవా కేంద్రాల ద్వారానూ ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ఎన్‌పీసీఐ లింకింగ్ అయ్యిందో, లేదో కూడా మీ సేవా కేంద్రాల ద్వారా చెక్ చేసుకోవచ్చు. ఔఖఅఎ అధికారిక వెబ్‌సైట్ ఫ్టబిబిజూబ://లిలిలి.నిజూఇతి.నీతీణ.తిని ద్వారా కూడా చెక్ చేసుకోవచ్చు.బ్యాంక్ ఖాతాతో ఆధార్‌ను లింక్ చేయడం వల్ల లబ్ధిదారుల గుర్తింపు తేలిగ్గా ఉంటుంది. అంతేకాకుండా ఈ పథకం నిధులు పక్కదారి పట్టే అవకాశం ఉండదు. పథకం పారదర్శకంగా అమలు చేసేందుకు వెసులుబాటు కలుగుతుందని అధికారులు చెబుతున్నారు.దీంతో పాటు తల్లి, వారి పిల్లల వివరాలను హౌస్ హోల్డ్ డేటా బేస్‌లో నమోదు చేయించుకోవాలి. హౌస్ హోల్డ్‌లో కూడా ఈకేవైసీ చేయాలి. విద్యార్థి తల్లి బ్యాంక్ అకౌంట్‌కు ఈకేవైసీ ప్రక్రియ కూడా పూర్తి చేసి ఉండాలి.తల్లికి వందనం స్కీమ్ ఎంపిక ప్రక్రియ:దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలను పరిశీలించి ఆధారంగా అర్హత ప్రమాణాలను గుర్తిస్తారు.కుటుంబం ఆర్థిక స్థితి, విద్యార్థి హాజరు శాతం లాంటి అంశాల ఆధారంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.అర్హులైన తల్లుల బ్యాంక్ ఖాలకు నేరుగా నగదు జమ చేస్తారు.'తల్లికి వందనం పథకం ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల విద్యకు మద్దతుగా కూటమి ప్రభుత్వం తీసుకున్న కీలక చర్య. గతంలో అమలు చేసిన 'అమ్మ ఒడి' పథకంతో పోలిస్తే, 'తల్లికి వందనం'లో రెండు ప్రధాన ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా వారందరికీ ఆర్థిక సహాయం అందుతుంది. అదేవిధంగా ఎలాంటి కటింగ్స్ లేకుండా పూర్తిగా రూ.15,000లను తల్లి ఖాతాలో జమ చేస్తారు. ఈ పథకం రాష్ట్రంలో విద్యాభివృద్ధికి, పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఎంతగానో తోడ్పడుతుందని ఆశిస్తున్నారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో విడుదల కానున్నాయి.

# ఏపీలో 10 గంటల పని

విజయవాడ, జూన్ 11,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రైవేటు పరిశ్రమల పని గంటలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రైవేటు రంగంలో పని చేసే ఉద్యోగులు పది గంటలు పని చేయాల్సి ఉంటుంది. ప్రైవేట్ రంగంలో పనిచేసే ఉద్యోగుల కోసం కార్మిక చట్టాల్లో భారీ మార్పులు చేపట్టింది. సవరించిన 'ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీల చట్టం' ప్రకారం ఇప్పటి వరకు 9 గంటలు పని చేసిన ఉద్యోగులు రోజుకు 10 గంటలు పని చేయాల్సి ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగులు రోజుకు గరిష్టంగా 8 గంటలు పని చేయడానికి పరిమితి ఉండేది. కొత్త రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. పెట్టుబడులు భారీగా ఆకర్షించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో పని గంటల పెంపు కూడా ఒకటి. మ్యాన్‌పవర్ అధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో పని గంటలు కూడా 10 గంటలు చేస్తే పరిశ్రమలు వచ్చేందుకు మొగ్గు చూపుతాయని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పదేళ్ల క్రితం 8 గంటలుగా ఉన్న వర్కింగ్ అవర్స్‌ను 9 గంటలకు పెంచారు. ఇప్పుడు సెక్షన్ 54 కింద మార్పులు చేర్పులు చేసి 10 గంటలు చేశారు. దీనితో పాటు సెక్షన్ 55లో కూడా సవరణలు చేశారు. మొదట ఐదు గంటల పని తర్వాత అరగంట విరామం తప్పనిసరిగా ఉండేది, దీనిని ఇప్పుడు ఆరు గంటల పని తర్వాత ఒక గంట విరామంగా మార్చారు.ఓవర్ టైం గరిష్ట పరిమితిలో కూడా మార్పులు చేశారు. మొదట ఇది 75 గంటలు ఉండగా, ఇప్పుడు 144 గంటలకు పెంచారు. రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల మంత్రి కె. పార్థసారథి మాట్లాడుతూ, ఈ మార్పులు ప్రభుత్వ "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానంలో భాగమని అన్నారు. నిబంధనలను కొద్దిగా సడలించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ పెట్టుబడులు వస్తాయని, వ్యాపారం చేయడం సులభం అవుతుందని ఆయన అన్నారు.పని గంటలు పెంచడాన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించాయి. కొత్త నిబంధనల కారణంగా ఫ్యాక్టరీ యజమానులు కార్మికులతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ, అంటే రెండు గంటలు అదనంగా పని చేయించుకోవచ్చని వారు అంటున్నారు. దీనివల్ల ఉద్యోగులు రోజుకు 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ పని చేయాల్సి రావొచ్చు, ఇది వారి ఆరోగ్యం, వ్యక్తిగత జీవితంపై

పెను ప్రభావం చూపుతుందని అంటున్నారు.భారత్ కార్మిక చట్టాలు, ఫ్యాక్టరీస్ ఆక్ట్-1948, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్ ఆక్ట్-1953 ప్రకారం ఎనిమిది గంటల వర్కింగ్ అవర్స్ మాత్రమే అమలులో ఉంది. కానీ ప్లాంటేషన్స్ శ్రామిక చట్టం, 1951 వంటి కొన్ని ప్రత్యేక చట్టాల ప్రకారం కొన్ని రాష్ట్రాల్లోని ప్రత్యేక వెసులుబాటు పొందుతున్నాయి. 10 గంటల వర్కింగ్ అవర్స్‌ను అమలు చేస్తున్నాయి. అవి అస్సాం (టీ ఎస్టేట్స్), తమిళనాడు (ప్లాంటేషన్స్, టెక్స్టైల్స్), కేరళ (ప్లాంటేషన్స్, కొన్ని ఇండస్ట్రీలు), కర్ణాటక (కాఫీ ఎస్టేట్స్, కొన్ని ఫ్యాక్టరీలు), మహారాష్ట్ర (కొన్ని ఫ్యాక్టరీలు, టెక్స్టైల్స్), పశ్చిమ బెంగాల్ (టీ ఎస్టేట్స్, కొన్ని ఫ్యాక్టరీలు) ఇప్పుడు ఈ జాబితాలోకి ఆంధ్రప్రదేశ్ కూడా చేరిపోయింది

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య....,మెరుగైన సౌకర్యాలు

జిల్లా విద్యాధికారి కె. రాము

ప్రభుత్వ పాఠశాలలో తన పిల్లలను చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

ధర్మపురి,జూన్ 11ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులతో జిల్లా విద్యాధికారి కె రాము గారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయుడు నూనావత్ రాజేష్ తన ముగ్గురు పిల్లలు అనిరుధ్, అన్విత,అక్షరలను కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సంపూర్ణ మూర్తిమత్వం అభివృద్ధి జరుగుతుందని మరియు అర్హత కలిగిన, అనుభవజు&జలైన ఉపాధ్యాయులు ఉంటారని ఉచితంగాపాఠ్యపుస్తకాలతోపాటు రెండు జతల యూనిఫామ్స్,నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.మండల విద్యాధికారి సీతా లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మ్యాన పవన్ కుమార్,ఆసిఫ్,రాజేష్,ప్రీతి, సంపూర్ణ, వేంకటవ్వ గ్రామ పెద్దలు వెల్మల సతీష్,కుమ్మరి తిరుపతి,కుమ్మరి.రవి, ఒడ్డేటి భూమయ్య,,ఒడ్డేటి నరేష్,సత్తంశెట్టి అనిల్,కుమ్మరి రాజన్న,ఆకుల ప్రసాద్, సిఆర్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి , కమిషనర్ మౌర్య

తిరుపతి,ఒకటవ డివిజన్ పరిధిలోని పద్మావతినగర్ లో నిర్మించిన ఎంపిపి స్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే స్కూల్ పనులు ప్రారంభించి ఏడాది లోపే ప్రారంభించుకోవడం విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధిపరిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాసామాగ్రిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. పేదరికం చదవుకు అడ్డు రాకూడదని తల్లికి వందనం పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రశేపెట్టిందని ఆయన చెప్పారు. ఈ పథకం నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతలకు గురువారం స్కూల్స్ ప్రారంభం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తూ డ్రాప్ అవుట్స్ ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో స్కూల్ భవనం తొలగించారని అన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా చింతలచేను వద్ద స్కూల్ నిర్మించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండల పరిషత్ స్కూల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభించామని అన్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరి ఒక్కో క్లాస్ కు ప్రత్యేకంగా ఒక్కో గది ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు ను అభినందించిన కృష్ణా జిల్లా ఎస్పీ

మచిలీపట్నంఎస్పీ కార్యాలయంలో బుధవారం కృష్ణా జిల్లా క్రైమ్ మీటింగ్ సందర్భంగా, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు నగదు రివార్డులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడి చలానాలు విధించబడి ఎప్పటి నుండో మరుగునపడి ఉన్న 1927 చలానాలను వసూలు చేయడం ద్వారా సుమారు రూ. 32 లక్షల నగదు ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. విధి నిర్వహణలో ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు ప్రతిభకు గుర్తింపుగా నగదు రీవార్డు ను ఎస్పీ ఆర్ గంగాధర్ రావు చేతుల మీదగా అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బందరు ట్రాఫిక్ పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# మోడీ 11సంవత్సరాల పాలన స్వర్ణయుగమే

కేంద్రమంత్రి బండి సంజయ్

తిరుపతి,అభివృద్ధి, సంక్షేమం, దేశభక్తి, నూతన ఆవిష్కరణలు నరేంద్ర మోడీ పాలనలో కనిపిస్తున్నాయి. మోడీ పాలనపై సర్వత్రా చర్చ జరుగుతోంది. మోడీ 11సంవత్సరాల పాలన స్వర్ణయుగమేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.బుధవారం నాడు అయన తిరుపతిలో పర్యటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ 11సంవత్సరాల పాలనపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను తిలకించారు. బండి సంజయ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల్లో భారత్ 4వ స్థానంలో ఉంది. త్వరలోనే అగ్రస్థానంలో నిలబెడతామని అన్నారు.కేంద్రప్రభుత్వ పథకాలతో కోట్లాది మంది నిరుపేదలు లబ్ధి పొందుతున్నారు. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, పిఎం ఆవాస్ యోజన, జన్ ధన్ అకౌంట్స్, ఆయుష్మాన్ భారత్, స్వనిధి, ముద్రయోజన, స్టార్టప్ ఇండియా వంటి పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారు. ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఆంధ్రప్రదేశ్ కు అవసరమైన నిధులను కేటాయిస్తున్నాం. ప్రతిపక్షాల విమర్శలను పట్టించుకోమని అన్నారు.

# కాళేశ్వరం విచారణకు హాజరైన కేసీఆర్

## 50 నిమిషాల పాటు వన్ టూ వన్ ప్రశ్నలు

హైదరాబాద్, జూన్ 11కాళేశ్వరంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. కేసీఆర్‌ను వన్ టు వన్ విచారించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. పలు కీలక వివరాలను అడిగి తెలుసుకుంది. మధ్యాహ్నం 12గంటలకు మొదలైన కేసీఆర్ విచారణ.. 50 నిమిషాల పాటు కొనసాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్‌కు కమిషన్ పలు కీలక ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో మాజీ సీఎం కేసీఆర్ విచారణ పూర్తి అయింది. దాదాపు 50 నిమిషాల పాటు ఈ ఆయన్ని కమిషన్ విచారించింది. అనుమానం ఉన్న వివిధ అంశాలపై ప్రశ్నించింది. ఉదయం 11 గంటలకు బీఆర్కే భవన్‌లో జరిగే పీసీ ఘోష్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. ఆయన్ని కమిటీ హాల్‌లోకి తీసుకెళ్తే తనకు వేరుగా విచారించాలని రిక్వస్ట్ చేశారు కేసీఆర్. ఆయన అభ్యర్థనను ఘోష్ అంగీకరించారు. మిగతా నాయకులను బయటకు పంపేశారు. కేసీఆర్‌ను ఓ రూమ్‌లో ఉంచి ప్రశ్నలు అడిగినట్టు సమాచారం అందుతోంది. జలుబు ఉందని అందుకే తాను గట్టిగా మాట్లాడలేనని కేసీఆర్ చెప్పారని సమాచారం. ఎక్కువ మంది ఉన్న హాల్‌లో విచారిస్తే తన మాట సరిగా వినిపించకపోవచ్చని కూడా వివరించారు. ఆయన అభ్యర్థనను మన్నించిన పీసీఘోష్ కమిషన్ ఒంటరిగా ప్రత్యేక రూమ్‌లో విచారించేందుకు ఓకే చెప్పింది. విచారణ సందర్భంగా తన వెంట తెచ్చుకున్న కీలకమైన డాక్యుమెంట్స్‌ను కూడా కేసీఆర్ అధికారులకు వివరించారని తెలుస్తోంది. విచారణ అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. కారు డోరులో నిలబడి.. కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేశారు. నేరుగా హైదరాదాద్ లోని బీఆర్కే భవన్ నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కు కేసీఆర్ పయనమయ్యారు.కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికే అనుమతిచ్చిన కమిషన్.. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలను బయటకు పంపించారు. కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతించింది. విచారణలో జస్టిస్ ఘోష్, కమిషన్ కార్యదర్శి మురళీధర్ కలిసి కేసీఆర్ ను ప్రశ్నించారు.కాగా.. బీఆర్‌కే భవన్‌లో విచారణకు హాజరైన రెండో మాజీ సీఎంగా కేసీఆర్ నిలిచారు. గతంలో జస్టిస్ శ్రీరాములు కమిషన్ ముందు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హాజరయ్యారు. మల్లెల బాజ్జీపై హత్యాయత్నం కేసులో విచారణను ఎదుర్కొన్నారు ఎన్టీఆర్.. మాజీ సీఎం హోదాలో ఎన్టీఆర్ తర్వాత? ఃఖీఐ భవన్‌లో న్యాయవిచారణ ఎదుర్కొన్న రెండో సీఎంగా కేసీఆర్ నిలిచారు.మొదట ఓపెన్ కోర్టులో కేసీఆర్ బహిరంగ విచారణ జరుగుతుందని అంతా భావించినా? ఆరోగ్యరీత్యా వన్ టు వన్ విచారణ కోరారు కేసీఆర్. ఆయన విజ్ఞప్తిని అంగీకరించిన జస్టిస్ ఘోష్ కమిషన్? కేసీఆర్‌తో పాటు లోపలికి 9 మందికి అనుమతించింది. అయితే, చివరగా హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, పద్మా రావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలకు లోపలికి అనుమతించారు.ఇక, కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు ఃఖీూ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖఖీ.. కాళేశ్వరం తెలంగాణలో కాకుండా.. ఇంకెక్కడ కట్టినా కేసీఆర్‌కు అత్యున్నత పురస్కారం దక్కేదన్నారు కేటీఆర్. చిల్లర రాజకీయాలు చేసే పార్టీలు ఉన్నచోట కాకుండా, ఇంకెక్కడైనా కడితే.. గొప్ప గౌరవం దక్కేదన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చేందుకు ప్రయత్నించిన కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు రాజకీయకుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కమిషన్ విచారణలో నిజాలన్నీ నిగ్గుతేలుతాయన్న కేటీఆర్.. ఈ పార్టీలకు ప్రజలకు తగిన బుద్ధి చెబుతాయని స్పష్టం చేశారు.మొత్తానికి కాళేశ్వరం కమిషన్ విచారణలో చివరి ఘట్టం ముగిసినట్టు కనిపిస్తోంది. ఇప్పటి వరకు 114 మందిని విచారించిన కమిషన్ 115వ వ్యక్తిగా కేసీఆర్‌ను ప్రశ్నించింది. ప్పటికే హరీష్ రావు, ఈటలను విచారించిన కమిషన్ .. కేసీఆర్‌ను కూడా విచారించడంతో? జస్టిస్ ఘోష్ కమిషన్ టాస్క్ కంప్లీట్ అయినట్టు తెలుస్తోంది. జులై నెలాఖరుతో గడువు ముగుస్తుండటంతో.. ఇక కమిషన్ కమిషన్ తుది నివేదిక ఇచ్చే అవకాశం ఉంది.కరెక్టుగా 11గంటలకు బీఆర్‌కే భవన్‌కు చేరుకున్నారు కేసీఆర్.. పదిగంటల తర్వాత ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రం నుంచి బయల్దేరిని కేసీఆర్? భారీ కాన్వాయ్‌గా హైదరాబాద్ బయలు దేరగా, ఆయనకు మద్దతుగా గులాబీ దండు వెంట నడిచింది. 12గంటలకు విచారణ ప్రారంభం కాగా? సరిగ్గా ఒక గంటల తర్వాత? బీఆర్కే భవన్ వెలుపలకు వచ్చారు.ఇక, కేసీఆర్ విచారణ సందర్భంగా? ఆసక్తికర పరిణామం జరిగింది. ఇటీవల తండ్రికి లేఖరాసి వివాదం రేపిన ఎమ్మెల్సీ కవిత? తొలిసారిగా కేసీఆర్‌ను కలిశారు. భర్తతో కలిసి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కి వెళ్లిన ఎమ్మెల్సీ కవిత కేసీఆర్‌ను కలిశారు. ఇప్పటికే కేసీఆర్‌కి నోటీసులు నిరసిస్తూ ఇందిరాపార్క్ దగ్గర ధర్నాచేసిన కవిత..ఇవాళ ఫామ్‌హౌస్‌కి వెళ్లి కేసీఆర్‌ను కలవడం ఆసక్తి రేపుతోంది.పల్లా రాజేశ్వర రెడ్డికి పరామర్శవిచారణ అనంతరం కేసీఆర్ నేరుగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించేందుకు ఆసుపత్రికి వెళ్లారు. ఉదయం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బాత్రూమ్‌లో రాజేశ్వర్‌రెడ్డి జారిపడ్డారు. ఈ ఘటనలో ఆయన కాలు విరిగినట్టు తెలుస్తోంది. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన్ని కవిత పరామర్శించి వచ్చారు. విచారణ అనంతరం కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించారు.

# పాక్‌పై ఆపరేషన్ సింధూర్ దెబ్బ.. రక్షణ బడ్జెట్ 20 శాతం పెంపు



దాయాది పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ దెబ్బ గట్టిగానే పడింది. ఆ దేశం ఆర్థికాభివృద్ధిని ఫణంగా పెట్టి మరీ ఆయుధాల కొనుగోళ్లపై దృష్టిసారించింది. తాజాగా ప్రవేశపెట్టిన రక్షణ బడ్జెట్‌ను ఏకంగా 20 శాతం పెంచింది. ఆపరేషన్ సింధూర్‌తో తీవ్రంగా దెబ్బతిన్న కొన్ని వారాల్లోనే పాకిస్థాన్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాక్ ప్రభుత్వం ఆ దేశ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్ డిమాండ్లను సంతృప్తి పర్చడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ బడ్జెట్‌లో రక్షణశాఖకు 9 బిలియన్ డాలర్లను కేటాయించింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 20 శాతం అధికం. ఇదిలావుంటే ప్రభుత్వ ఖర్చులో మాత్రం 7 శాతం కోత విధించింది.ఇక పాకిస్థాన్ పర్యావరణ బడ్జెట్‌లో కూడా భారీగా కోత విధించింది. పర్యావరణ విపత్తులు ఎదుర్కొనే దేశాల్లో పాకిస్థాన్ ఎనిమిదో స్థానంలో ఉంది. 2022లో ఇక్కడ వరదల కారణంగా 3.3 కోట్ల మంది ప్రభావితంకాగా 15 బిలియన్ డాలర్ల ఆస్తినష్టం జరిగింది. ఇక్కడ ప్రకృతి విపత్తులు జీడీపీలో 18-20 శాతం వరకు నష్టపర్చే ప్రమాదం ఉందని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది.కానీ పాకిస్థాన్ మాత్రం ఆయుధ కొనుగోళ్లకే మొగ్గు చూపింది. భారత్ గత నెల 7-10 తేదీల మధ్య చేపట్టిన దాడులవల్ల పాక్ సైన్యం ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా ఆ దేశ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థల్లో లోపాలను సరిదిద్దుకోవడం వంటి అవసరాలున్నాయి. ఇస్లామాబాద్ వినియోగించిన హెచ్‌క్యూ-9 ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, బైరక్తర్ టీబీ2 డ్రోన్లు ఆశించిన స్థాయిలో ఫలితాలను ఇవ్వలేదు.దాంతో రావల్పిండి సమీపంలోని నూర్‌ఖాన్ సహా పలు వైమానిక స్థావరాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో వ్యూహాత్మక మార్పులను ఆ దేశ సైన్యం మొదలుపెట్టింది. ఈ బడ్జెట్‌లో పెంచిన నిధులతో ఆపరేషన్ సింధూర్‌లో దెబ్బతిన్న టెర్రర్ క్యాంప్‌లను మళ్లీ పునరుద్ధరించే అవకాశం ఉంది. ఈ ఏడాది ఆగస్టులో కొనుగోలు చేయనున్న జే-35 స్టెల్త్ జెట్‌లకు కూడా ఈ నిధులను వెచ్చించనుంది.జే-35 స్టెల్త్ జెట్‌లను చైనా 50 శాతం డిస్కౌంట్‌పై పాకిస్థాన్‌కు విక్రయిస్తోంది. దీంతోపాటు 400 కిలోమీటర్ల రేంజి ఉన్న పీఎల్-17 క్షిపణులను కూడా పాక్ కొనుగోలు చేయవచ్చు. టైప్ 039బీ జలాంతర్గామి, జిన్నా శ్రేణి ఫ్రిగెట్ వంటివి కూడా పాక్ జాబితాలో ఉన్నాయి.

# గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను అడ్డుకున్న రైతులు



దామెర, జూన్ 11: వరంగల్ జిల్లా దామెర మండలంలోని ఊరుగొండ వద్ద విజయవాడ- నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకోసం హద్దుల స్ట్రెచ్చింగ్( కందకం) పనులను బుధవారం రైతులు అడ్డుకున్నారు. పోలీసుల పహారాలో పనులను చేయించేందుకు రెవెన్యూ అధికారులు జేసీబీని తీసుకువచ్చి బలవంతంగా పనులు చేస్తుండగా బొల్లు రాజిరెడ్డితో పాటు మరికొంతమంది రైతులు అడ్డు తగిలి నిరసన వ్యక్తం చేశారు. దీంతో కొంతమంది రైతులను పోలీసులు అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా పోలీసులకు రైతులకు మధ్య వాగ్వివాదం జరగడంతో ఉద్రిక్త పరిస్థితులను నెలకొన్నాయి.ఎట్టకేలకు పోలీసులు రైతులను సముదాయించి స్ట్రేచింగ్ ( కందకం) పనులను చేయించారు. ఈ సందర్భంగా రైతులు బొల్లు రాజిరెడ్డి, బొల్లు సమ్మిరెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారిని అనుకుని ఉన్న భూములకు ఎకరాకు రూ.4 కోట్ల వరకు ధర పలుకుతున్నదని, ప్రభుత్వం మాత్రం కేవలం రూ.80 లక్షలు మాత్రమే ఇస్తానని చెప్పడం రైతులను నట్టేట్ట ముంచడమేనని అన్నారు. రైతులకు ద్రోహం చేసిన ఏ ప్రభుత్వం చరిత్రలో నిలబడలేదని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రైతులను న్యాయం చేస్తానని అధికారంలోకి వచ్చి ఇలా రైతులను మోసం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరైన నష్టపరిహారం చెల్లించాలని, బలవంతంగా తమ భూములను లాక్కుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు, దామెర, ఆత్మకూరు ఎస్ఐలు కొంక అశోక్, సతీష్ పాల్గొన్నారు.

# భారీగా పెరుగుతున్న కరోనా కేసులు

హైదరాబాద్, జూన్ 11,దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి.. అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు.. ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే మళ్లీ పాతరోజులొస్తాయా అన్న భయాందోళన వ్యక్తమవుతోంది. భారతదేశంలో గత కొన్ని రోజులుగా కోవిడ్-19 కేసులు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి.. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కేసులు నమోదయ్యాయి.. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య సంఖ్య 7,121 కు పెరిగిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది. దీంతో పాటు కరోనావైరస్



తో ఆరుగురు మరణించారు. అధికారిక డేటా ప్రకారం.. మహారాష్ట్రలో ఒకటి, కేరళలో 3, కర్ణాటకలో 2 మరణాలు సంభవించాయి. జనవరి నుంచి 74 మంది మరణించారు.కేరళలో తాజాగా 170 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి.. దీనితో రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 2,223 కు చేరుకుంది.. గుజరాత్‌లో 114 కేసులు నమోదు కాగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 1,223 కి పెరిగింది. కర్ణాటకలో 100 కొత్త కేసులు నమోదై.. యాక్టివ్ కేసుల సంఖ్య 459కి పెరిగింది. గత 24 గంటల్లో ఢిల్లీలో 66 కేసులు నమోదయ్యాయని, నగరంలో మొత్తం కేసుల సంఖ్య 757 కు చేరుకుందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏపీలో 72 కేసులు యాక్టివ్ గా ఉన్నాయి.. ఎలాంటి కేసులు నమోదు కాలేదు.. తెలంగాణలో ఒక కేసు నమోదు కాగా.. 11 యాక్టివ్ కేసులు ఉన్నాయి..కేరళలో కోవిడ్-19 కారణంగా 87 ఏళ్ల మహిళ, ఇద్దరు పురుషులు (69, 78) మరణించారు.. వీరందరూ ఇతర వ్యాధులతో పోరాడుతున్నారు. కర్ణాటకలో అధిక రక్తపోటు, టైప్ 2 డయాబెటిస్ ఉన్న 51 ఏళ్ల మహిళ, అధిక రక్తపోటు ఉన్న 79 ఏళ్ల వ్యక్తి ఇన్ఫెక్షన్ల కారణంగా మరణించారు. మహారాష్ట్రలో, కోవిడ్ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపు నొప్పి, బాధ, టాచీకార్డియా ? సైనోసిస్‌తో బాధపడుతున్న 43 ఏళ్ల వ్యక్తి మరణించాడని అధికారులు తెలిపారు. జార్ఖండ్‌లో మంగళవారం (జూన్ 10) తొలి కోవిడ్ మరణం నమోదైంది. రాష్ట్ర రాజధాని రాంచీలో 44 ఏళ్ల వ్యక్తి ఈ వైరస్ బారిన పడి మరణించాడని అధికారులు తెలిపారు. ఆయన రాజధాని నగరంలోని రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో చికిత్స పొందుతున్నారు.కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్రం ఆసుపత్రుల సంసిద్ధతను అంచనా వేయడానికి దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్‌లను ప్రారంభించింది.. తగినంత ఆక్సిజన్ సరఫరా, ఐసోలేషన్ పడకలు, వెంటిలేటర్లు, అవసరమైన మందులు ఉండేలా చూసుకోవాలని రాష్ట్రాలను ఆదేశించింది. చాలా కేసులు తేలికపాటివి, ఇంటి సంరక్షణలో ఉంటే సరిపోతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు పేర్కొన్నారు.

# తొరగల్లులో సమర్ధ సాగుపై రైతులకు అవగాహన

నల్గొండ రూరల్, జూన్ 11 : నల్లగొండ మండలంలోని తొరగల్లు గ్రామంలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సమర్ధ యూరియా వినియోగం, సమర్ధ సాగు విధానం,



పంట అవసరాల కొనుగోళ్లలో రసీదులను భద్రపరుచుట, రసాయనాల వినియోగం, అలాగే నూతన వ్యవసాయ పద్ధతులను శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, రాములమ్మ వివరించారు.మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్ మండలంలోని పంటల సరళిని, జీలుగ, జనుము ఉపయోగాలను వివరించారు. ఉద్యాన శాఖ అధికారి పి.అనంతరెడ్డి పండ్ల తోటలు, కూరగాయల సాగు లాభాలు వివరించారు. పతంజలి ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ ఆఫీసర్ ప్రసాద్ ఆయిల్‌పామ్ సాగు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పరిశ్రమ ఆఫీసర్ కిశోర్, ఏఈఓ ఎన్.సత్యనారాయణ, అభ్యుదయ రైతు రామ్ రెడ్డి, కృష్ణారెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

# ఆలేరు కేంద్రంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలి : పసునూరి వీరేశం


ఆలేరు టౌన్, జూన్ 11 : నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసునూరి వీరేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో జరిగిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలేరు



పేరుకే అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉందని, కానీ ఆలేరుకు రావాల్సిన కార్యాలయాలు ఇతర ప్రాంతాలకు తరలిపోవడం వల్ల ఆలేరు ప్రాంతాన్ని పాలకులు పూర్తిగా విస్మరించారని ఆయన మండిపడ్డారు. గతంలో ఆలేరులో ఉన్న ఆర్ అండ్ బి కార్యాలయం యాదగిరిగుట్ట తరలించడం జరిగిందన్నారు. అలాగే ఆలేరుకు రావాల్సిన ఏసీపీ కార్యాలయం, ఆలేరులో ఉండాల్సిన సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఆలేరుకు రావాల్సిన వంద పడకల హాస్పిటల్ యాదగిరిగుట్ట ప్రాంతానికి తరలించడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తాజాగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తుర్కపల్లికి తరలించడం సమంజసమేనా అని ఆయన ప్రశ్నించారు. పాలకులు ఆలేరు ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందని, దాదాపు 18 నెలలు కావస్తున్నా ఇంతవరకు అధికార ప్రకటన రాకపోవడం శోచనీయమన్నారు. ఈ విధంగా ఆలేరులోని కార్యాలయాలు వేరే ప్రాంతానికి తరలిస్తే 2026లో జరిగే డీలిమిటేషన్‌లో ఆలేరు అసెంబ్లీ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.

# ఎక్కడ చూసినా రికార్డులు, పత్రాలు.. కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో భద్రత కరువు

కుత్బుల్లాపూర్, జూన్ 11 : నిత్యం అధికారులు, సిబ్బందిచ ప్రజలతో రద్దీగా ఉండే కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. గత కొన్ని రోజుల నుండి కార్యాలయానికి వచ్చిపోయే ప్రజలతోపాటు సిబ్బందికి కార్యాలయంలో ఉండే రికార్డులు, విలువైన పత్రాలు కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్న పరిస్థితి నెలకొంది. కార్యాలయం ఆవరణలో మొదటి అంతస్తులో టాక్స్ విభాగంలో పనిచేసే సిబ్బంది, అధికారులు కూర్చున్న చోట



పూర్తిగా రికార్డులు, విలువైన పత్రాలు భద్రత లేకుండా విచ్చలవిడిగా పడి ఉండడంతో అధికారుల పనితీరు పట్ల అద్దం పట్టినట్లు కనిపిస్తుంది.కార్యాలయంలో ప్రజలకు కావాల్సిన పలు పత్రాలు, ఇతర కార్యాలయ రికార్డులు భద్రపరచాల్సిన చోటు నిర్వహణను అధికారులు మరవడంతో ఎక్కడపడితే అక్కడ కుప్పలు తెప్పలుగా పడి ఉంటున్నాయి. దీంతో ఎలుకలు, పిల్లులు అధికమై ఇప్పటికే పలు పత్రాలు ఇతర రికార్డులు ధ్వంసం కావడం ఇక్కడ పరిపాటిగా మారింది. స్టేషనరీ, ఇతర వస్తువులను భద్రపరచుకునేందుకు ఎలాంటి చర్యలు లేకపోవడంతో కార్యాలయం నిర్వహణ పూర్తిగా అధికారుల బాధ్యత రాహిత్యానికి దర్శనమిస్తుందని విమర్శలు లేకపోలేదు.నిత్యం సిబ్బంది, అధికారులు, ఉన్నతాధికారుల పర్యవేక్షణలు ఉన్నప్పటికీ నిర్వహణ మాత్రం ఇలా వ్యర్థంగా దర్శనం ఇవ్వడం గమనార్హం. కార్యాలయంలో ప్రతీ విభాగంలో అధికారులకు సిబ్బందికి కావాలసిన వివిధ మౌళిక సదుపాయాలు, ఇతర మార్పులు చేర్పులు కల్పించేందుకు నిత్యం ఉప కమిషనర్ స్థాయి అధికారి పర్యవేక్షణ ఉండాల్సిన అవసరం ఉంది. కానీ ఆ దిశగా పర్యవేక్షణ లేకపోవడం కూడా ఇందుకు నిదర్శనమని పలువురు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.డీసీ తన కార్యాలయం గది తప్ప ఇతర గదుల నిర్వహణపై ఏ రోజు కూడా ఆరా తీయకపోవడమే దీనికి ప్రధాన కారణమని సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కార్యాలయంలో బాధ్యతను మరిచిన అధికారుల పనితీరుతోపాటు ప్రజలకు సంబంధించిన విలువైన రికార్డులు, ఇతర పత్రాలను పదిలంగా ఉంచేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని మౌలిక సదుపాయాలు కల్పించేలా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# రాహుల్‌గాంధీపై విమర్శలు.. డిగ్గీ రాజా సోదరుడిపై బహిష్కరణ వేటు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడైన దిగ్విజయ్ సింగ్ సోదరుడు లక్ష్మణ్ సింగ్ పై ఆ పార్టీ బహిష్కరణ వేటు వేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు ఆయనపై బహిష్కరణ వేటు వేస్తున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, ఎంపీ రాహుల్‌గాంధీ పైన, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రా పైన లక్ష్మణ్ సింగ్ అనుచిత వ్యాఖ్యలు చేశారు.వెనుకాముందు ఆలోచించకుండా ముఖ్య నాయకులను అవమానించే వ్యాఖ్యలు చేసినందుకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే.. లక్ష్మణ్ సింగ్‌ను బహిష్కరించారని కాంగ్రెస్ పార్టీ తన ప్రకటనలో పేర్కొంది. ఆరేళ్లపాటు ఆయనను బహిష్కరించినట్లు తెలిపింది. రాహుల్‌గాంధీ, రాబర్ట్ వాద్రా అమాయకుల్లా మాట్లాడుతున్నారని, వారి తెలివితక్కువతనం వల్ల దేశం అనేక పరిణామాలను ఎదుర్కొంటోందని పహల్గాం ఉగ్రదాడి సందర్భంగా లక్ష్మణ్ సింగ్ వ్యాఖ్యానించారు.దాంతో పార్టీ ముఖ్య నాయకులను కించపర్చేలా మాట్లాడిన మీపై క్రమశిక్షణా చర్యలు ఎందుకు తీసుకోకూడదో తెలుపాలని పేర్కొంటూ కాంగ్రెస్ హైకమాండ్ షోకాజ్ నోటీసులు పంపింది. ఆ నోటీసులకు లక్ష్మణ్ సింగ్ సమాధానం ఇవ్వకపోవడంతో ఆయనపై బహిష్కరణ వేటు వేసింది.



## వైసీపీలో జాయినింగ్స్ కు గ్రీన్ సిగ్నల్

గుంటూరు, జూన్ 11, వైసీపీలో రాజీనామాలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికే వెళ్లాల్సిన నేతలు వెళ్లిపోయారు. రాజ్యసభ సభ్యులు నలుగురు వెళ్లిపోగా, శాసనమండలి సభ్యులు మాత్రం ఆరుగురు వరకూ వెళ్లిపోయారు. శాసనసభకు ఎన్నికయిన పదకొండు మందిలోనూ, లోక్ సభకు ఎన్నికైన ముగ్గురిలోనూ ఏ ఒక్కరూ పార్టీని వీడలేదు. వీరంతా పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. ఏదైనా రాజీనామాలు ఉంటే మొదటి ఏడాదిలోనే ఉంటాయి. ఇక ఏడాది సమయం పూర్తి కావడంతో పాటు వైసీపీ కి కొంత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్న సంకేతాలు కనిపిస్తుండటంతో ఇక రాజీనామాలు దాదాపు ఆగినట్లే అనుకోవాలి. ఒకరకంగా చూసుకుంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీడీపీ నుంచి రాజీనామాలు లేవు. అయితే తాజాగా రాజంపేట టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం రాజీనామా చేయడంతో ఒకింత ఆ పార్టీకి షాక్ తగిలినట్లయింది. అధికార పార్టీకి ఏడాదిలోనే రాజీనామాలు మొదలవ్వడం, వైసీపీకి రాజీనామాలు ఆగిపోవడంతో ఒకింత ఫ్యాన్ పార్టీ అధినేత ఊపిరి పీల్చుకున్నారు. కూటమిలో మూడు పార్టీల నేతల మధ్య సఖ్యత లేకపోవడంతో పాటు నియోజకవర్గాల్లో విభేదాలు తీవ్ర స్థాయిలో ఉండటంతో లోకల్ గా ఉండే వైసీపీ నేతలు కూడా తమ ఆలోచనను మార్చుకున్నారని చెబుతున్నారు. నిన్న మొన్నటి వరకూ అవసరమైతే కూటమిలోని ఏ పార్టీలోనైనా చేరేందుకు సిద్ధమయ్యేందుకు ప్రయత్నించిన వైసీపీ నేతలు ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనను మార్చుకున్నారు. వీడిన నేతలు... పైగా గత ఎన్నికలకు సమయంలో టిక్కెట్లు రాని కొందరు పార్టీని వీడి కొందరు వెళ్లిపోయారు. చివరి నిమిషంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ వంటి పార్టీల్లో చేరి పోటీ చేసి చేతులు కాల్చుకున్నారు. ఓటమి పాలయిన తర్వాత తిరిగి వైసీపీలోకి చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ముందుగా జిల్లా పార్టీ అధ్యక్షులతో టచ్ లోకి వెళ్లిన నేతలు జగన్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికలకు తాము పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తమకు ఉన్న ఆర్థిక బలంతో పాటు అనుచరుల బలం, ఓటు బ్యాంకు విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని కొందరు నేతలు జిల్లా స్థాయి నేతలను అప్రోచ్ అవుతున్నట్లు సమాచారం. జగన్ గ్రీన్ సిగ్నల్ కోసం... అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ నుంచి గ్రీన్ సిగ్నల్ అందకపోవడంతో చేరికలు ఇంకా మొదలు కాలేదని వైసీపీ సీనియర్ నేతలు చెబుతున్నారు. జగన్ అన్ని నివేదికలు చూసిన తర్వాత వారిలో కొందరి చేరికలకు అంగీకరించే అవకాశముందని తెలిసింది. ఇందులో రాయలసీమకు చెందిన నేతలు కొందరున్నారని చెబుతున్నారు. ఇక ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గానికి చెందిన నేతలు కూడా గత ఎన్నికల్లో టిక్కెట్ రాక పార్టీని వీడి వెళ్లిపోయారు. వారిలో కూడా కొందరు తిరిగి వైసీపీ గూటికి చేరుకునే ప్రయత్నం చేస్తుండటం విశేషం. అయితే జగన్ అన్ని రకాలుగా ఆలోచించి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను అధ్యయనం చేసిన తర్వాత చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారని తెలిసింది.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు

విజయవాడ, జూన్ 11, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం బడులు ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు' పంపిణీ చేసేందుకు కూటమి సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కిట్లు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20లోపు పంపిణీ పూర్తి చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించింది. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనీఫాం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ అందించనున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీని ఇవ్వనున్నారు. ఇప్పటికే దాదాపు 95 శాతం పాఠ్యపుస్తకాలు మండల కేంద్రాలకు చేరాయి. జూన్ 1వ తేదీ నుంచే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంకావడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇప్పటికే నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ అందించింది.ప్రతి విద్యార్థికి అందించే విద్యార్థి మిత్ర కిట్‌పై ప్రభుత్వం సగటున రూ.2,279 ఖర్చు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు 1,67,81,374 పాఠ్యపుస్తకాలు అవసరం కానున్నాయి. వీటిలో ఇప్పటి వరకు దాదాపు 1,60,11,028 పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు పంపించడం జరిగింది. అక్కడి నుంచి మండలాలకు 1,59,24,360 చేరాయి. అక్కడి నుంచి పాఠశాలలకు అన్ని వస్తువులు కలిపి కిట్‌గా అందించనున్నారు.2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి రూ.953.71 కోట్లు ఖర్చు కానుంది. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు ఏకరూప దుస్తులకు కుట్టుకూలి కింద రూ.120 అందిస్తారు. ఇక 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు. ఏకరూప దుస్తులను ఈ ఏడాది సరికొత్త రంగులో అందించనున్నారు. ఆలివ్ గ్రీన్ ప్యాంట్-గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా అందించనున్నారు. ఇక ఆరో తరగతి విద్యార్థులకు ఆంగ్లం-ఆంగ్లం-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు అందించనున్నారు.

## క్రికెట్ లవర్స్ కు గుడ్ న్యూస్

విశాఖపట్టణం, జూన్ 11, విశాఖపట్నం వాసులకు గుడ్ న్యూస్.. మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని క్రికెట్ అభిమానులకు ఇది పండగలాంటి వార్తనే చెప్పొచ్చు. ఎందుకంటే ప్రపంచకప్ మ్యాచులను వీక్షించే అవకాశం దక్కనుంది. అది కూడా ఒకటీ రెండు కాదు. ఏకంగా ప్రపంచకప్ మ్యాచ్‌లను ఐదింటిని చూసే అవకాశం దక్కింది. త్వరలోనే మహిళల వన్డే ప్రపంచకప్ 2025 జరగనున్న సంగతి తెలిసిందే. 2025 మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌ల కోసం ఐసీసీ ఇటీవల వేదికలను ఖరారు చేసింది. అందులో విశాఖపట్నం కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నంలోని ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో మహిళల ప్రపంచకప్‌కు సంబంధించి ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ విషయాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని (కేశినేని శివనాథ్) వెల్లడించారు.ఐదు ప్రపంచకప్ మ్యాచ్‌లతో పాటుగా ఒక వన్డే మ్యాచ్‌కు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు కేశినేని చిన్ని వివరించారు. ఈ క్రమంలోనే విశాఖపట్నం స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. మరోవైపు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో క్రికెట్ గ్రౌండ్లు నిర్మించేందుకు ఏసీఏ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. తొలివిడతగా కర్నూలు, నెల్లూరులో క్రికెట్ స్టేడియాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. అలాగే త్వరలోనే ఆంధ్రా ప్రీమియర్ లీగ్ నిర్వహణ కోసం ఏసీఏ ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు.

## రాజీనామాలకు ఆమోదం ఎప్పుడు...

విజయవాడ, జూన్ 11,ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. వైసీపీ అధికారం కోల్పోవడంతో అనేక మంది నేతలు పార్టీకి రాజీనామా చేశారు. అధికార పార్టీలోకి చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. అందులో ప్రధానంగా ఎమ్మెల్సీలు చాలా మంది ఇప్పటికే వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. అయితే వారు గత కొంత కాలం నుంచి రాజీనామాలు ఆమోదించాలంటూ శాసనమండలి ఛైర్మన్ కు మొరపెట్టుకుంటున్నారు. అయితే ఇంత వరకూ రాజీనామాలు ఆమోదం పొందలేదు. మరొక వైపు రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరేందుకు కూడా దారి రెడీ కాలేదు. రాజీనామా చేసిన వారిలో కొందరిని ఇంకా పార్టీలో చేర్చుకోలేదు. పోతుల సునీత ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. అయితే ఆమె రాజీనామాను శాసనమండలి ఛైర్మన్ ఆమోదించలేదు. అదే సమయంలో పోతుల సునీతను టీడీపీలో కూడా చేర్చుకోలేదు. పోతుల సునీతను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ సొంత పార్టీ నేతల నుంచే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నాడు అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ పై విమర్శలు చేసిన పోతుల సునీతను పార్టీలోకి ఎలా చేర్చుకుంటారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సూటిగానే ప్రశ్నించారు. కేవలం శిరీష మాత్రమే కాదు టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి కూడా పెద్దయెత్తున విమర్శలు సోషల్ మీడియాలో కనపడటంతో ఆమెను పార్టీలోకి తీసుకోలేదు. ఒక కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, శానమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానమ్ కూడా పార్టీకి, తన పదవికి రాజీనామా చేశారు. జకియా ఖానమ్ రాజీనామా కూడా ఇంత వరకూ శాసనమండలి ఛైర్మన్ ఆమోదం పొందలేదు. తిరుమలలో టిక్కెట్ల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొనడంతో జకియా ఖానమ్ ను టీడీపీ దూరం పెట్టింది. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కుదరలేదు. చివరకు జకియా ఖానమ్ బీజేపీలో చేరి కూటమి పార్టీలో కుదురుగా ఉండే ప్రయత్నం చేసింది. జకియా ఖానమ్ రాజీనామా ఆమోదం పొందితే అది బీజేపీకి దక్కే అవకాశముంది. ఎందుకంటే తమ పార్టీకి చెందిన నేత రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని తమకు ఇవ్వాలని కమలనాధులు పట్టు బట్టే అవకాశముంది. రాజీనామాలు ఆమోదం పొందక... ఇక మరో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కూడా వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. అధికారికంగా మాత్రం టీడీపీలో చేరలేదు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామాను కూడా ఆమోదించలేదు. వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కల్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకట రమణ, మర్రి రాజశేఖర్, జకియా ఖానంలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అయితే వీరిలో ఎవరి రాజీనామాలు ఆమోదం పొందకపోవడంతో వీరు ఏ పార్టీలో ఉన్నారన్నది ఇంకా అర్థం కాకుండా ఉంది. మండలి ఛైర్మన్ వీరిని మరొకసారి విచారించి రాజీనామాలు ఆమోదిస్తారని చెబుతున్నా ఏడాది కాలం పూర్తి అవుతున్నా కొత్త వారికి అవకాశం ఇవ్వాలన్న కూటమి పార్టీలకు కుదరడం లేదు. రాజీనామాలు ఆమోదం పొందితే వీరి స్థానంలో కొత్త వారికి అవకాశాలు వస్తాయి. అందుకోసం చాలా మంది ఎదురు చూస్తున్నారు. కానీ రాజీనామాలు మాత్రం ఆమోదం పొందడం లేదు.

## 10 మంది డేంజర్ లోనే...

విశాఖపట్టణం, జూన్ 11, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలపై చేస్తున్న సర్వేలలో షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయట. చాలా మంది ఎమ్మెల్యేలు ప్రజల్లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని సర్వేల ద్వారా స్పష్టమయిందంటున్నారు. జనసేన నుంచి గత శాసనసభ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. పోటీ చేసిన అన్ని చోట్ల విజయం సాధించారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల్లో ఇంకా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుంది. అయితే ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో దాదాపు పది నుంచి పదిహేను మంది పై తీవ్ర వ్యతిరేకత ఉందని పవన్ కల్యాణ్ నిర్వహించిన సర్వేలో స్పష్టమయిందని చెబుతున్నారు. ఆ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు సక్రమంగా లేదన్న రిపోర్టులు పవన్ కు చేరాయట. అలాగే నరుకులు ఇవ్వాలంటూ ప్రజానమస్యలను పరిష్కరించడంలో... కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు కావడంతో వారు ప్రజామస్యలను పరిష్కరించడంలో వెనకబడి ఉండటమే కాకుండా అవినీతి ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారని తెలిసి పవన్ నివ్వెరపోయారు. పవన్ కల్యాణ్ ఏరి కోరి నిజాయితీని ప్రధాన అంశంగా తీసుకుని గత ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేశారు. కూటమి హవాలో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేలు అయిన వారికి అవినీతి చేయడం కూడా పెద్ద చేతకావడం లేదని, నేరుగా వారే చేతులు చాస్తుండటంతో ప్రజల్లో పలుచనగా మారిపోయారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇందులో మహిళ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని తెలిసింది. దీంతో పాటు కూటమిలోని పార్టీ నేతలు కూడా సహకరించకపోతుండటంతో మరింత పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్న నివేదికలు అందాయని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే కు భారీగా ఆస్తులున్నాయి. ఎన్నికలకు ముందే ఆర్థికంగా స్థిరపడిన కుటుంబమే అయినా ప్రతి పనికీ పర్సంటేజీలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయట. ఆ నియోజకవర్గంలో తొలిసారి జనసేన జెండా ఎగరడాన్ని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఎమ్మెల్యేపై ఏ చిన్న అవకాశమొచ్చినా టీడీపీ, బీజేపీ నేతలే ఆ ఎమ్మెల్యేలు తమ అనుచరులతో సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతూ బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిసి పవన్ ఒకింత ఆశ్చర్యపోయారట. దీంతో పాటు నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ కూటమి పార్టీల నేతల మధ్య తలెత్తిన మనస్పర్థలు మరింత ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చేలా చేస్తున్నాయట.. ఇక గోదావరి జిల్లాలకు చెందిన ఒక ఎమ్మెల్యే పై కూడా ఆరోపణలు అధికంగా వచ్చాయి. తొలినాళ్లలో మంచి పేరు తెచ్చుకుని పవన్ దృష్టిలో పడిన ఆ ఎమ్మెల్యే చేతివాటం మామూలుగా లేదంటున్నారు. ప్రతి పనికీ పర్సంటేజీ దండుకుంటున్నారని తెలిసింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన యువకుడయిన ఆయన తన అనుచరులతో బెదిరింపులకు దిగుతూ కాంట్రాక్టర్ల నుంచి బెదిరించి మామూళ్లు వసూళ్లు చేస్తున్నారన్న సమాచారం సర్వేలో తేలింది. దీంతో వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న ఇరవై రెండు మంది ఎమ్మెల్యేలలో పది నుంచి పన్నెండు మంది ఎమ్మెల్యేలకు టిక్కెట్ దొరకడం కూడా కష్టమన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసే అవకాశాలున్నాయన్న టాక్ పార్టీలో గట్టిగా వినిపిస్తుంది.

## డిజిటల్ పాలనపై ప్రభుత్వం దృష్టి

నెల్లూరు, జూన్ 11, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూన్ 12న ఎన్డీఏ కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 'సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్' వేడుకలను నిర్వహించనుంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులతో ఈ కార్యక్రమం జరగనుంది. ఏడాది పాలనలో ప్రభుత్వం అమరావతి అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోంది. మెగా డీఎస్సీపై తొలి సంతకం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు వంటి హామీలను నెరవేర్చింది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించనుంది. డిజిటల్ పాలనపై ప్రభుత్వం దృష్టి సారించింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 12తో ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాలనకు ఏడాది పూర్తి అవుతుంది. ఈ నేపథ్యంలో వేడుకలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో వేడుకలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. సుపరిపాలన- స్వర్ణాంధ్రప్రదేశ్ పేరుతో రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులతో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేయాల్సిందిగా సీఎస్ ఆదేశించారు.మరోవైపు 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీలతో కూడిన ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. 175 స్థానాలకు 164 స్థానాలను కూటమి కైవసం చేసుకుంది.11 సీట్లకు పరిమితమైన వైసీపీ ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ఈ ఏడాది పాలనలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా కొనసాగిస్తూ.. అమరావతి అభివృద్ధి పనులకు తొలి ప్రాధాన్యం ఇచ్చింది. ఏ ఫర్ అమరావతి, పీ ఫర్ పోలవరం అంటూ తమ ప్రభుత్వం ప్రాధాన్యాలను సీఎం నారా చంద్రబాబు నాయుడు తొలినాళ్లలోనే క్లారిటీ ఇచ్చారు.అలాగే ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు.. డీఎస్సీ పరీక్షలు కూడా నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తున్నారు. అలాగే అన్నా క్యాంటీన్ల ఏర్పాటు, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పెంపు చేపట్టారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను ప్రారంభించనున్నారు. అలాగే ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయనుంది.పార్టీల సంగతికి వస్తే మూడు కూటమి పార్టీల మధ్య మంత్రిత్వ పదవుల దగ్గర నుంచి నామినేటెడ్ పదవుల వరకూ.. పరస్పర అవగాహనతో పాలన సాగుతోంది. అలాగే ప్రభుత్వం డిజిటల్ పాలనపై ఎక్కువ దృష్టి పెడుతోంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను ప్రజలకు చేరువ చేశారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పరిశ్రమలకు ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నారు. అయితే సూపర్ సిక్స్ హామీల అమలు వేగంగా జరగట్లేదని కొన్ని చోట్ల అసంతృప్తి వ్యక్తమవుతోంది. విపక్షం వైసీపీ కూడా ఇదే ప్రధాన అస్త్రంగా విమర్శలు చేస్తోంది.

## భారీ బహిరంగసభకు సిద్ధం...

విజయవాడ, జూన్ 11సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్ సభను నిర్వహించేందుకు ఉవ్విళ్లూరుతోంది కూటమి సర్కార్. గత అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించి సంవత్సరం పూర్తవుతుండటంతో.. ఎంతో వినూత్నంగా సభను ప్లాన్ చేస్తోంది. సాధారణ వార్షికోత్సవ సభలా నేతల ప్రసంగాలకే పరిమితం కాకుండా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభ వేడుకగా ఓ పెద్దపండుగలా మలచాలని ఏపీ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే వివిధ శాఖల కింద రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాజెక్టులు ప్రారంభించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒక గ్రామం, నియోజకవర్గం కాకుండా, మొత్తం రాష్ట్రానికే అభివృద్ధి సంకేతాలు ప్రసరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ విషయంలో ఇప్పటికే సంబంధిత అధికారులకు సీఎం కార్యాలయం స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.ప్రజల చైతన్యం, పాలకుల నిబద్ధత, ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయంలాంటి అంశాలు జూన్ 12నాటి వేడుకను ప్రత్యేకంగా నిలుపనున్నాయని భావిస్తున్నారు కూటమి ప్రభుత్వ పెద్దలు. అంతేకాదు.. సంవత్సరకాలంలో ఏం చేశారో ప్రజలకు చెప్పనున్నారు. ఏడాది పాలనలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం.. దాదాపు 8.5 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనను ఏపీ సర్కారు తన సామర్థ్యంగా ప్రదర్శించాలని యోచిస్తోంది. పాలన అంటే అభివృద్ధి అని ప్రజలకు గుర్తుచేసే ప్రయత్నంగా ఈ సంబరాలు ఉండబోతున్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

## బూతు పురాణం ఆగేదెప్పుడు

విజయవాడ, జూన్ 11, అదేదో సినిమాలో జూనియర్ ఎన్టీఆర్.. బాబాయ్ బూతు అంటూ చెవులు మూసుకుంటాడు.. తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటాడు.. గుర్తొచ్చింది కదా. ఇప్పుడు ఏపీ రాజకీయాలు కూడా అలానే ఉన్నాయి. అత్యంత దారుణంగా ఉన్నాయి. ప్రతిపక్షం, అధికార పక్షం ఏమాత్రం తగ్గకుండా బూతులు వాడటంలో పీహెచ్ డీ చేశాయి.ఇటీవల ఓ ఛానల్లో అమరావతి గురించి చర్చ జరిగినప్పుడు.. డిబేట్ ప్యానెల్ లో ఉన్న ఓ జర్నలిస్టు నెత్తి మాసిన వ్యాఖ్యలు చేశారు. అడవులుగా మాట్లాడారు. ఆ తర్వాత అది రాజకీయంగా దుమారాన్ని రేపింది. ఒక రకంగా అధికార పార్టీకి అనుకొని ఆయుధాన్ని ఇచ్చింది. ఇంకేముంది ఆంధ్రప్రదేశ్లో మంటలు మండటం మొదలైంది. కొంత కాలంగా సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న కూటమి ప్రభుత్వం.. ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకున్నది. ప్రతిపక్ష వైసిపి మీద దుమ్మెత్తి పోస్తోంది. ఇక ఈ వ్యవహారంలోకి రాజధానికి భూములు ఇచ్చిన మహిళా రైతులు ప్రవేశించడంతో వివాదం మరింత పెరిగింది. అది ఏకంగా సాక్షిలో పనిచేసే సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుకు దారితీసింది. ఇక అప్పటినుంచి ఏపీలో రాజకీయ రచ్చ మరింత పెరిగిపోయింది.. ఇది ఎక్కడదాకా దారితీస్తుందో తెలియదు కానీ.. ఇప్పటికైతే మంటలు బీభత్సంగా మండేస్తున్నాయి.వైసీపీ అనుబంధ ఛానల్ లో వచ్చిన వ్యాఖ్యల నేపథ్యంలో.. కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తుంది అనే ఓ చానల్లో డిబేట్ పెట్టారు. ఈ డిబేట్ లో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి మాట్లాడారు.. ఇటీవల జరిగిన పరిణామాలను, ఇతర విషయాలను విషయాలను ఆ డిబేట్ నిర్వహించే జర్నలిస్ట్ ప్రస్తావించగా.. రేణుకా చౌదరి ఆగ్రహంతో ఊగిపోయారు. చాలా కాలం తర్వాత మీడియా ముందుకు వచ్చిన ఆమె తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. అసలు జగన్ పుట్టగానే విజయమ్మ గొంతు నులిమి చం×× ఉంటే పీడ పోయేదని వ్యాఖ్యానించారు.. అయితే ఆమె చేసిన వ్యాఖ్యలను డిబేట్ నిర్వహించే జర్నలిస్టు ఖండించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన ప్రచారం జరిగిపోయింది.. దీనిని వైసిపి అనుకూల సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. నాడు కొమ్మినేని శ్రీనివాసరావు డిబేట్ నిర్వహిస్తుంటే ఎవరో చేసిన వ్యాఖ్యలను తమ పార్టీకి ఆపాదించారని.. తమ పార్టీ నాయకుడిని విమర్శిస్తున్నారని.. ఇప్పుడు మరి కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసే ఛానల్ లో రేణుకా చౌదరి ఈ తీరుగా వ్యాఖ్యలు చేశారు.. ఈ లెక్కన చంద్రబాబుకు కూడా వాటిని ఆపాదించాలా? అంటూ వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు."ప్రజా సమస్యలను ప్రస్తావించినందుకు ఇబ్బంది పెడుతున్నారు. ఇచ్చిన హామీలను అమలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.. టీవీలలో చర్చ వేదికలు నిర్వహిస్తుంటే అరెస్టులు చేస్తున్నారు.. ఒకరకంగా హక్కుల హననానికి పాల్పడుతున్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ఏదో ఒక మాట నోరు జారి అన్నందుకు విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. మరి ఇప్పుడు మీ అనుకూల చానల్స్ లో ఇలాంటి డిబేట్ నిర్వహిస్తే దాన్ని ఏమనుకోవాలి.. ఏకంగా గొంతు నులిమి.. అని వ్యాఖ్యలు చేస్తే వాటిని ఎలా చూడాలి.. ఇంత దారుణంగా ప్రవర్తిస్తున్న మీ మీద ఎటువంటి చర్యలు తీసుకోవాలి.. అధికారంలో ఉన్న కాబట్టి ఏదైనా చెల్లిపోతుంది అనుకుంటున్నారా.. ఇది ప్రజాస్వామ్యం కాదా.. ఇక్కడ అధికార పార్టీకి మాత్రమే హక్కులు ఉంటాయా.. ప్రతిపక్ష పార్టీకి హక్కులు ఉండవా" అంటూ వైసిపి నాయకులు ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు. అయితే దీనికి పోటీగా కూటమి ప్రభుత్వ నాయకులు కూడా గతంలో ఉన్న వీడియోలను పోస్ట్ చేస్తున్నారు

## అది సాక్షి కార్యాలయం కాదు.. ఫర్నిచర్ గోడౌన్

ఏలూరు,ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు.ఏలూరులో జరిగిన అగ్ని ప్రమాద ఘటనకు సాక్షి మీడియాకు సంబంధం లేదు. ఇది ఒక ఫర్నిచర్ షాప్ గోడౌనని అన్నారు. ఈ ప్రమాద ఘటనలో దగ్ధం అయిన ఫర్నిచర్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. పోలీసులు మంటలు ఆర్పుతూ ఉన్న సమయం తర్వాత అక్కడికి దెందులూరు మహిళలు నిరసన కార్యక్రమంలో భాగంగా ర్యాలీగా అక్కడికి చేరుకున్నారు - ఘటన సమయంలో ఉన్న వీడియోలలో ఇది స్పష్టంగా రికార్డ్ అయిందని అన్నారు.అసలు జరిగిన ప్రమాద ఘటనకు సాక్షి కి ఎలాంటి సంబంధం లేదు. అలాగే మంటలు ఏర్పడే సమయానికి ర్యాలీ కనీసం 200 మీటర్లు దూరంలోనే ఉంది. ఏలూరులో సాక్షి కార్యాలయంపై దాడి అని, సాక్షి ఫర్నిచర్ దగ్ధం అని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాలు అవాస్తవం - ఎవరైనా అసత్య ప్రచారాలు చేస్తే వాళ్లపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు

Editor, Printed, Published and Owned by SHAIK Maqboo Basha, Printed at Sabha Printers, NR Peta Kurnool 518004, AP Published at Neti Rajyam , H.No 41/464B, Kothapeta, Kurool- 518004, AP. Editor : SHAIK Maqboo Basha RNI No. APTEL/2013/49860 Cell : 6305867557